ప్రజాశక్తి
ఆదివారం 22 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మరో 8 మంది అరెస్టు

- 'భూ కుంభకోణం'లో ఐదుగురు, నకిలీ స్టాంపుల కేసులో ముగ్గురు..
- 20కి చేరిన నిందితుల సంఖ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ రబ్బర్ స్టాంపులు, భూకుంభకోణంలో జిల్లా పోలీసులు దూకుడు పెంచారు. మరో ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆయా కేసులలో అరెస్టు అయిన నిందితుల సంఖ్య 20కి చేరింది. ఈ కేసులలో సిట్ దర్యాప్తు కొనసాగుతుండగా, మరింత మందిని అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒంగోలు పట్టణంలో నకిలీ పట్టాల కేసుకి సంబందించి ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులలో నిందితులైన రాయపాటి ఏలియా(58) కేశవరాజుకుంటలో నివాసం ఉంటూ ముఠా, కూలి పనులు చేస్తుంటారు. రాయపాటి అచ్యుత్‌కుమార్(32) కేశవరాజుకుంటలో నివాసం ఉంటూ ప్లాట్లు కొనిపిస్తూ, అమ్మిస్తూ ఉంటారు. గరికపూడి సుధాకర్(40) ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఉంటూ బేల్దారీ పనులు చేస్తుంటారు. షేక్ మీరావలి(52) ప్రైవేట్ ట్రావెల్స్‌కు సంబంధించి టిక్కెట్లు అమ్ముతుంటారు. కారాని దుర్గ(35) ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వెనుక కూలి పనులు, చేపలు బాగుచేసే పనులు చేస్తుంటుంది. ఈనెల 13న ఒంగోలుకి చెందిన విప్పాల శ్రీనివాస్, సయ్యద్ అల్లాభక్షు ఇచ్చిన పిర్యాది మేరకు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఎంఎన్ఆర్ కాన్సర్ హాస్పిటల్ వెనుక ఫిర్యాదిదారులు నిర్మించుకున్న ప్రహరీ గోడ, ఫిల్లర్లను పడగొట్టి, ఆక్రమించుకొని, ఆ స్థలాలకు నకిలీ డికె పట్టాలు పుట్టించుకొని, స్థలాల్లోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి కేసులు పెడతామని, చంపుతామని బెదిరించారు. నిందితులను శుక్రవారం రాత్రి సిట్ బృంద సభ్యులు సింగరాయకొండ సిఐ రంగనాథ్ అరెస్టు చేసి రిమాండుకు పంపారు. ఇదే కేసులో శనివారం మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి కొన్ని పత్రాలును స్వాధీనపరచుకున్నారు. ఉబ్బా వెంకాయమ్మ(50) మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి నివాసి, ఉబ్బా వెంకటేశ్వర్లు(52) ఒంగోలు జయప్రకాశ్ కాలనీ నివాసి, వీరిద్దరూ ఒంగోలు వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నారు. బరకం అచ్చయ్య (37) నాగులుప్పలపాడు మండలం నివాసి(జెసిబి ఓనర్) ఒంగోలు ▶ 3లో

అన్నదాత కన్నీటి వ్యథ!

- సాగునీటి కోసం రైతుల కష్టాలు
- 'కొమ్మమూరు'లో అడుగంటిన నీరు
- ఎండిపోతున్న వరిపైరు
- మాగాణి భూములకు నీరందక కర్షకుల ఇక్కట్లు



నీటి తడి లేక నెర్రెలిచ్చిన మాగాణి భూమి

ప్రజాశక్తి-కారంచేడు, బాపట్ల జిల్లా

గత నెల వరకు కొమ్మమూరు కాలువలో నీరు బాగానే ఉన్న నేపథ్యంలో రైతులు వరినార్లు పోసి నాట్లు వేశారు. కానీ ఈ నెల ప్రారంభం నుంచి కాలువలో నీరు క్రమేపి తగ్గిపోవడంతో పంట కాలువలకు నీరు చేరడం లేదు. కారంచేడు ఎగువన ఉన్న కుంకల మర్రు లాకుల వద్ద ఏడు అడుగుల మేర నీటిమట్టం నిలబడితే కారంచేడు, స్వర్ణ, చినగంజాం ప్రాంత మాగాణి పొలాలకు సాగునీరు అందుతుంది. కానీ రెండు వారాలుగా కొమ్మమూరులో నీటిమట్టం తగ్గి రెండు అడుగులకు చేరింది. దీంతో ప్రధాన కాలువ నుంచి పంట పొలాలకు నీరందే పరిస్థితి లేకుండా పోయింది. ఈ కారణంగా రైతులు పంట కాలువల్లో పూడికతీత కోసం రూ.3 వేలు చొప్పున తామే చందాలు వేసుకున్నారు. ప్రధాన కొమ్మమూరు కాలువ నుంచి పంట కాలువలకు అక్కడ నుంచి పొలాలకు ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ ఇంజన్ల ద్వారా నీరు దశలవారీగా ఎత్తిపోస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో పొలాలకు నీరు చేరే మార్గం లేదు. కొందరు రైతులు ఇంకా ఖర్చు పెట్టే శక్తి లేక పొలాలను వదిలేశారు. రైతుల అవసరాలకు సరిపడా ఆయిల్ ఇంజన్లు లేకపోవడంతో విజయవాడ, ▶ 7లో

ట్రాక్టర్ ఇంజన్లతో పొలాలకు నీరు ఎత్తిపోసుకుంటున్న రైతులు

సాగునీరు ఇవ్వాలని 23న ధర్నా ▲ 8లో

శాంతిభద్రతలను కాపాడటంలో

పోలీసుల సేవలు మరువలేనివి

- అమరులైన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరవీరులకు నివాళులర్పిస్తున్న మంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజలు, ప్రజాప్రతినిధుల రక్షణలో, శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల సేవలు మరువలేనివని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పోలీసు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతిపరేడ్ నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రజలకు, వారి ఆస్తులకు అండగా నిలిచే పోలీసులే ప్రజలకు నిజమైన స్నేహితులని స్పష్టం చేశారు. దేశ సమగ్రతను, సరిహద్దులను చెరగనీయకుండా తమ రక్తాన్ని ధారపోసి కోట్లాదిమంది కోసం పోలీసులు అమరులవుతున్నారన్నారు. వివిధ సందర్భాల్లో వారి ప్రాణత్యాగం ఎంతోమంది ప్రాణాలను కాపాడిందన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పోలీసులకు విధి నిర్వహణలో భాగంగా ఎక్కువగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని పెట్టుకొని ప్రకాశం జిల్లా పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్‌కి మాగుంట కుటుంబం తరపున పది లక్షల రూపాయలు మంజూరు చేయడం సిద్ధంగా ఉన్నామన్నారు. తమ కుటుంబ రక్షణకు ప్రాణాలను అర్పించిన అమరవీరుడు రత్నం కుటుంబంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నామన్నారు. మాగుంట సుబ్బరామరెడ్డి ప్రతి వర్ధంతికి ఆయనను కూడా గుర్తు తెచ్చుకుంటామని తెలిపారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు ఎంతో విలువైనవన్నారు. జిల్లా ఎస్‌పి మలిక గర్గ్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లా పోలీస్ శాఖలో వివిధ అనారోగ్య కారణాలతో ఆరుగురు చనిపోయారని, ఆరోగ్య సమస్యలున్న కొంతమందిని ముందుగా గుర్తించి వారికి మాస్టర్ మెడికల్ చెకప్ చేయించామన్నారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రిటైర్డ్ సిబ్బంది ప్రతి సంవత్సరం డిసెంబర్ 28న ఆత్మీయ సన్మాన ▶ 7లో

పత్తికి గిట్టుబాటు ధరేదీ?

- గతంలో క్వింటా రూ.10 వేలు..
- ప్రస్తుతం రూ.6 వేలకే కొంటున్న వైనం
- సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరిస్తేనే ఊరట

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తెల్ల బంగారంగా పేరున్న పత్తికి మార్కెట్లో గిట్టుబాటు ధర కరువైంది. గత ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తిని మొదట్లో వ్యాపారులు క్వింటా రూ.10 వేలకు కొనుగోలు చేశారు. దీంతో ఈసారి ధర ఉంటుందని ఎక్కువ మంది రైతులు ఖరీఫ్‌లో ఈ పంటను సాగు చేశారు. కొద్దిరోజులుగా పత్తి తొలి తీత ప్రారంభించారు. రైతుల ఇళ్లల్లో పత్తిని ఆరబోశారు. అరకొరగా దళారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం క్వింటా పత్తి రూ.6000 ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఎకరా పొలంలో పత్తి సాగు చేయడానికి వ్యవసాయం, ఎరువులు, విత్తనాలు, కూలీలు, పురుగు మందులు ఇలా మొత్తం కలిపి రూ.40 వేల నుంచి రూ.50 వేలు దాకా ఖర్చు చేశారు. అయితే ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం మండలంలో 2949 హెక్టార్లు, పెద్దారవీడు మండలంలో 2572 హెక్టార్లు, పుల్లలచెరువు మండలంలో 3101 హెక్టార్లు, పెద్దదోర్నాల మండలంలో 2024 హెక్టార్లు, త్రిపురాంతకం మండలంలో 737 హెక్టార్లు చొప్పున పత్తి పంటను సాగు చేశారు. ఎకరానికి 15-20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన పత్తి ప్రతి కూల వాతావరణ పరిస్థితుల్లో ఐదు నుంచి ఎనిమిది క్వింటాళ్లకు మించదని రైతులు పేర్కొంటున్నారు. సకాలంలో వర్షాలు లేక పత్తి కాయలు పెరగలేదు. మొక్కలు బెట్టకొచ్చి గిడసబారాయి. గత సీజల్లో దళారులు ఇంటి వద్ద క్వింటా రూ.10 వేలకు కొనుగోలు చేశారు. దిగుబడి తగ్గినా ధర వచ్చింది. ఇంకా ధర పెరుగుతుందని ఆశించిన కొందరు రైతులు ఇళ్లల్లో నిల్వచేశారు. ఇప్పుడు క్వింటా రూ.6000 ధరకే కొనుగోలు చేస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. గతంలో బయట మార్కెట్లో ధర ఉండడంతో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ఈ సారి ధర లేనందున సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో నాణ్యత గల ఏ గ్రేడ్ పత్తి క్వింటా రూ.7020, సాధారణ రకం పత్తి రూ.6920 వంతున కొనుగోలు చేస్తారు. మార్కాపురంలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి విక్రయాలు ప్రారంభిస్తే పోటీ ఏర్పడి దళారులు ఎక్కువ ▶ 3లో

27న మండల సమావేశం

దర్శి : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కుసుమకుమారి తెలిపారు. ఎంపిపి గోళ్ళపాటి సుధారాణి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.205/2022
ఓ.ఎస్.నెం.118/2021

కామని వెంకట కళ్యాణ్ చౌదరి .... పిటీషనరు
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు ... రెస్పాండెంట్లు

నోటీసు

To,
R1) స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 40 సం.లు, గృహిణి.
R2) స్వర్ణ సాయి హర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్.
R3) స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్,
R2, R3 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు.
అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు పిటీషన్ ను ఆర్డరు 1. రూలు 10, సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారం ఈ పిటీషన్ లో 4వ రెస్పాండెంట్ అయిన స్వర్ణ సుశీలమ్మను 4వ ప్రతివాదిగా దావాలో చేర్చమని దాఖలు చేయగా, సదరు పిటీషన్ మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టువారి ఎదుట తేది:20-11-2023కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది:20-11-2023న ఉదయం 10:30 గంటలు హాజరుపడి మనవి చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు ఇట్లు
తేది :21-10-2023 నూతలపాటి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
ఒంగోలు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం :118/2021

కామని వెంకట కళ్యాణ్ చౌదరి ....వాది
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు .... ప్రతివాదులు

దావా సమను

To,
D1) స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు హిందువు, వయస్సు40 సం.లు, గృహిణి
D2) స్వర్ణ సాయి హర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్.
D3)స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్
డి2, డి3 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు.
అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన వాది, పైతెలిపిన దావా నంబరున తనకుచనిపోయిన స్వర్ణ రంగారావు చెల్లించవలసిన ప్రాంసరీ నోటు బాకీని వసూలు పరచుకొను నిమిత్తం, సదరు స్వర్ణ రంగారావు (లేటు) ఎస్టేటుపై డిక్రీ పొందు నిమిత్తం మీపై దావా దాఖలు చేసినందున కోర్టువారు మీ నోటీసు నిమిత్తం తేది 20-11-2023 కి వాయిదా వేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 20-11-2023న ఉదయం 10:30 గంటలకు హాజరుపడి మనవి చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమందు దావాను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు, ఇట్లు
తేది :21.10.2023 నూతలపాటి శ్రీనివాసరావు
వాది తరపు అడ్వకేటు
ఒంగోలు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.208/2022
ఓ.ఎస్.నెం119/2021

కామేపల్లి రాఘవ .... పిటీషనరు
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు ...రెస్పాండెంట్లు

నోటీసు

To,
R1) స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 40 సం.లు, గృహిణి.
R2) స్వర్ణ సాయి హర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్.
R3) స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్,
R2, R3 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు.
అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు పిటీషన్ ను ఆర్డరు 1. రూలు 10, సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారం ఈ పిటీషన్ లో 4వ రెస్పాండెంట్ అయిన స్వర్ణ సుశీలమ్మను 4వ ప్రతివాదిగా దావాలో చేర్చమని దాఖలు చేయగా, సదరు పిటీషన్ మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టువారి ఎదుట తేది 20.11.2023కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది:20-11-2023 న ఉదయం 10:30 గంటలు హాజరుపడి మనవి చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు ఇట్లు
తేది:21-10-2023 నూతలపాటి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
ఒంగోలు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:119/2021

కామేపల్లి రాఘవ ....వాది
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు .... ప్రతివాదులు

దావా సమను

To,
D1) స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు హిందువు, వయస్సు40 సం.లు, గృహిణి
D2) స్వర్ణ సాయిహర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్.
D3)స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్
డి2, డి3 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు. అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన వాది, పై తెలిపిన దావా నంబరున తనకుచనిపోయిన స్వర్ణ రంగారావు చెల్లించవలసిన ప్రాంసరీ నోటు బాకీని వసూలు పరచుకొను నిమిత్తం, సదరు స్వర్ణ రంగారావు (లేటు) ఎస్టేటుపై డిక్రీ పొందు నిమిత్తం మీపై దావా దాఖలు చేసినందున కోర్టువారు మీ నోటీసు నిమిత్తం తేది : 20-11-2023 కి వాయిదా వేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 20-11-2023న ఉదయం 10:30 గంటలకు హాజరుపడి మనవి చేసుకొన వలయును లేని యెడల మీ పరోక్షమందు దావాను తీర్మానించెదరు అని తెలుపడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు ఇట్లు
తేది:21-10-2023 నూతలపాటి శ్రీనివాసరావు
వాది తరపు అడ్వకేటు
ఒంగోలు

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ రిక్షాల బజారు రామన్నపేటకు చెందిన షేక్ కరీమ్ తండ్రి అబ్దుల్ రెహమాన్, సంబంధించిన ఒంగోలు రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ ను తేదీ 05-10-2023 శ్రీనివాస థియేటర్ దగ్గర జిరాక్స్ తీసుకొని బండి మీద బాపూజీ కాంప్లెక్స్ కు పనిమీద పోతుండగా దారిలో జారి పడిపోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినను దొరకలేదు. డాక్యుమెంట్ నెం . 4521/2001 దొరికినవారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
షేక్ కరీమ్, తండ్రి అబ్దుల్ రెహమాన్
రిక్షాల బజారు, రామన్నపేట,
ఒంగోలు టౌన్,ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9949460137

నోటీసు

ప్రకాశం జిల్లా కొండెపి మండలం గుర్రపడియ గ్రామానికి చెందిన మారెడ్డి శంకరరెడ్డి తండ్రి వెంకారెడ్డికి చెందిన సింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం 1437/1977 గుర్రపడియ గ్రామ సర్వేనంబర్ 198/5లో 0.85 విస్తీర్ణంగల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ను ప్రయాణంలో పోగొట్టు కున్నారు సదరు డాక్యుమెంట్ను ఎవరైనా ఏదేని బ్యాంక్, ఇతర ఫైనాన్షియల్ సంస్థల వారు తనఖా పెట్టుకున్న యెడల ఈ తేదీనుంచి 15 రోజుల లోపు ఈ క్రింది వారికి తెలియజేయవలసినదిగా కోరు చున్నాము.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
కొండెపి, ప్రకాశం జిల్లా
సెల్ నెం: 94923 78294

IN THE COURT OF ADDITIONAL SENIOR CIVIL JUDGE AT :BAPATLA.

I.A. NO. 157/2023
IN
O.S.NO.132/2011

Between:
Kollimarla Bala Kumari, W/o Padma Rao, represented by her GPA. agent Valluri Bhavannarayana, s/o Raghava Rao. Hindu, age 55 years. cultivation, R/o Door No. WB. 3-235, 2 line, T. Nagar, Bapatla Town and Mandal, Guntur District. Bapatla,JCJC ....**Petitioner/Plaintiff.**
And
1) Pinniboina Edukondalu, S/o Venkateswarlu, Hindu, age 60 years, Agriculture, Permanent R/o Perala Village, Bapatla Mandal, Guntur District, presently resident of Palamarthyvari Veedhi, Chirala Town ,Chirala Mandal, Prakasam District, Chirala JCJC (D1)
2) Konduri Ankaiah, S/o Somaiah, Hindu, aged 69 years, Cultivation, R/o Vetapalem Village, Vetapalem Mandal, Prakasam District, Chirala JCJC. (D2)
3) Kotturi Venkata Siva Prasad, S/o Venkateswara Rao, Hindu, age 55 years,R/ o Door No. 1-2-9/B, Bavanagar Colony, Ponnur Town, Ponnur Mandal, Guntur District, Ponnur .JCJC.
4) Pabbisetti Ranjt Kumar, S/o Trinadh Gupta, Hindu, age 39 years, R/o Door No. 3-4-3, Bhavannarayanaswami Colony, Near A.S.M.N. Junior College, Ponnur Town, Ponnur Mandal, Guntur District, Pannur J C JC.
5) Battula Srinivasa Rao, S/o Veeraiah, Hindu, age 50 years, R/o Buddam Village, karlapalem Mandal, Bapatla District, Bapatla. JCJC
.... **Respondents/Defendants.**

ఈ నెంబరు దావాలో పార్టీలుగా చేర్చమని **I.A.157/2023** పిటీషన్ దాఖలు చేసి యున్నారు. అందులోరెస్పాండెంట్స్ **R3, and R4,**లకు **Notice** నిమిత్తం ది:1-11-2023 నకు వాయిదా అయియున్నది. మీరు ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగ గానని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మమల్ని **Expartee** చేసి పరోక్షముగ తీర్మానించ బడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : **1-11-2023.**
పిటిషనరు తరపు అడ్వకేట్
విస్సకోట సత్యప్రసాద్,
అడ్వకేట్ ,బాపట్ల.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No :206/2022
OS No :118/2021

కామని వెంకట కళ్యాణ్ చౌదరి ..... పిటీషనరు
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు ..... రెస్పాండెంట్లు

నోటీసు

To,
R1 - స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 40 సం.లు, గృహిణి.
R2) స్వర్ణ సాయి హర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్,
R3) స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్
R2), R3) లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు.
అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు పిటీషన్ ను ఆర్డరు 38, రూలు 5, సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారం ఈ పిటీషన్ ను షెడ్యూలు దాఖలు ఆస్తిని అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంటు ఉత్తర్వులు కోరుచూ మీపై దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం కోర్టు వారు తేది 20.11.2023కి వాయిదా వేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 20.11.2023న ఉదయం 10:30 గంటల కు హాజరుపడి మనవి చేసుకొనవలసినదిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్ ను తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఐటంనెం.1:- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్.ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.161 లోని మొత్తం విస్తీర్ణం య.5-94 సెంట్లులోని య.0-10.1/2 సెంట్లు లేక 0.04హెక్టార్లుకు హద్దులు :
తూర్పు : స్వర్ణ హనుమంతరావు భూమి
దక్షిణం : స్వర్ణ వెంకట క్రిష్ణయ్య భూమి
పడమర : స్వర్ణ సుశీల, కామని వెంకట శేషయ్య గార్ల భూమి :
ఉత్తరం : స్వర్ణ హనుమంతరావు
ఐటంనెం. 2 : ప్రకాశం జిల్లా సంతనూతలపాడు యస్. ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.73 లోని మొత్తం విస్తీర్ణం య.11-65 సెంట్ల లో ని య. 1-00 సెంట్లు లేదా 0.40 హెక్టార్లుకు హద్దులు:
తూర్పు : స్వర్ణ హనుమంతరావు భూమి
దక్షిణం : డొంక
పడమర: కరిచేటి సుబ్బులు భూమి **ఉత్తరం:** అబ్బూరి వెంకటేశ్వర్లు భూమి
ఐటంనెం.3 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్.ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.162/1 లోని మొత్తం విస్తీర్ణం య. 0-40 సెంట్లలోని య.0-02.1/2 సెంట్లు లేదా 0.01 హెక్టార్ల భూమికి హద్దులు:
తూర్పు : స్వర్ణ నారాయణమ్మ భూమి
దక్షిణం :అబ్బూరి వెంకయ్య ఇంటి హద్దు
పడమర :అబ్బూరి వెంకయ్య ఇంటి హద్దు
ఉత్తరం : 6మూరల వెడల్పు గల్లీ రాశి దారి
ఐటంనెం.4:- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్. ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.14/1 లోని మొత్తం విస్తీర్ణం య.9.83 సెంట్లు లోని య.0-57.1/2 సెంట్లు లేక 0.23హెక్టార్ల భూమికి హద్దులు :
తూర్పు: స్వర్ణ వెంకటక్రిష్ణయ్య భూమి
దక్షిణం: స్వర్ణ వెంకట సుబ్బయ్య భూమి
పడమర :కామని వెంకట శేషయ్య భూమి
ఉత్తరం : స్వర్ణ హనుమంతరావు భూమి

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు ఇట్లు
తేది :21-10-2023 నూతలపాటి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
ఒంగోలు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 207/2022
OS No : 119/2021

కామేపల్లి రాఘవ ..... పిటీషనరు
వర్సెస్
స్వర్ణ సరిత వగైరాలు ..... రెస్పాండెంట్లు

నోటీసు

To,
R1) స్వర్ణ సరిత భర్త (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 40 సం.లు, గృహిణి.
R2) స్వర్ణ సాయి హర్షిత్ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 17 సం.లు, స్టూడెంట్,
R3) స్వర్ణ సాయి తపస్వీ తండ్రి (లేటు) రంగారావు, హిందువు, వయస్సు 15 సం.లు, స్టూడెంట్
R2), R3) లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి స్వర్ణ సరిత భర్త (లేటు) రంగరావు.
అందరిది మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు పిటీషన్ ను ఆర్డరు 38, రూలు 5, సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారం ఈ పిటీషన్ ను షెడ్యూలు దాఖలు ఆస్తిని అటాచ్ మెంట్ బిఫోర్ జడ్జిమెంటు ఉత్తర్వులు కోరుచూ మీపై దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం కోర్టు వారు తేది 20.11.2023కి వాయిదా వేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 20.11.2023న ఉదయం 10:30 గంటల కు హాజరుపడి మనవి చేసుకొనవలసినదిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్ ను తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఐటమ్ నెం.1:- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్.ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.161 లోని మొత్తం విస్తీర్ణం య.5-94 సెంట్లులోని య.0-10.1/2 సెంట్లు లేక 0.04హెక్టార్లుకు హద్దులు :
తూర్పు : స్వర్ణ హనుమంతరావు భూమి
దక్షిణం : స్వర్ణ వెంకట క్రిష్ణయ్య భూమి
పడమర : స్వర్ణ సుశీల, కామని వెంకట శేషయ్య గార్ల భూమి :
ఉత్తరం : స్వర్ణ హనుమంతరావు
ఐటం నెం.2 :- ప్రకాశం జిల్లా సంతనూతలపాడు యస్. ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.73 లోని మొత్తం విస్తీర్ణం య.11-65 సెంట్ల లో ని య. 1-00 సెంట్లు లేదా 0.40 హెక్టార్లుకు హద్దులు:
తూర్పు : స్వర్ణ హనుమంతరావు భూమి
దక్షిణం : డొంక
పడమర : కరిచేటి సుబ్బులు భూమి
ఉత్తరం : అబ్బూరి వెంకటేశ్వర్లు భూమి
ఐటమ్ నెం.3 :- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్.ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.162/1 లోని మొత్తం విస్తీర్ణం య. 0-40 సెంట్లలోని య.0-02.1/2 సెంట్లు లేదా 0.01 హెక్టార్ల భూమికి హద్దులు:
తూర్పు : స్వర్ణ నారాయణమ్మ భూమి
దక్షిణం : అబ్బూరి వెంకయ్య ఇంటి హద్దు
పడమర : అబ్బూరి వెంకయ్య ఇంటి హద్దు
ఉత్తరం : 6మూరల వెడల్పు గల్లీ రాశి దారి
ఐటమ్ నెం.4:- ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు యస్. ఆర్.ఓ, మంగమూరు గ్రామము, సర్వే నెం.14/1 లోని మొత్తం విస్తీర్ణం య.9.83 సెంట్లులోని య.0-57.1/2 సెంట్లు లేక 0.23 హెక్టార్ల భూమికి హద్దులు :
తూర్పు: స్వర్ణ వెంకటక్రిష్ణయ్య భూమి
దక్షిణం: స్వర్ణ వెంకట సుబ్బయ్య భూమి
పడమర :కామని వెంకట శేషయ్య భూమి
ఉత్తరం: స్వర్ణ హనుమంతరావు భూమి

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు ఇట్లు
తేది :21-10-2023 నూతలపాటి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
ఒంగోలు

CHIMAKURTHY MUNICIPALITY

E-Procurement tender notice Roc.No. 22/2023-24/CMC to 34/2023-24/ CMC,Dt: 21.10.2023
IFB No. 22/2023-24/CMC to 34/2023-24/CMC, Dt: 21.10.2023(13 works)
GGMP GRANT-Rs. 78.00 Lakhs (13 works)

Further Details can be seen at 'e procurment Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Chimakurthy Municipality, Chimakurthy, Andhra Pradesh.

Sd/-xxxxxxxxxx
Commissioner
Chimakurthy Municipality

Ph.8008559286

ప్రజాశక్తి 3
ఆదివారం 22 అక్టోబర్ 2023

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేద ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని డిఎల్‌డిఒ సాయికుమార్ తెలిపారు. యర్రగొండపాలెం-2 సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరమని అన్నారు. కార్పొరేటు వైద్యానికి దీటుగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, అంగన్‌వాడీ వైజర్ పద్మజ, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్‌కోటా నాయక్, డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్, డాక్టర్ చైతన్య, అంగన్‌వాడీ, వైద్య ఆశా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్శిలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచులు

దర్శి: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శామంతపూడి సర్పంచి అమరా కన్నమ్మ, జముకులదిన్నె సర్పంచి సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని శామంతపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకుడు మందాడి శ్రీనివాసరావు, ఇఒఆర్‌డి శోభన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి నాయక్, మీరాబి, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. **పుల్లలచెరువు :** మండల పరిధిలోని పిడికిటివారిపల్లె గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచి నారు మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వాగ్య నాయక్, వైసిపి మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, తహశీల్దార్ దాస్, ఎంపిడిఒ మరియదాస్, ఎంఇఒ- 2 ఇందిర ప్రసాద్, ప్రభుత్వ వైద్యులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **కనిగిరి :** మండల పరిధిలోని చాకిరాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపిపి దత్తులూరు ప్రకాశం మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లికార్జునరావు, ఇఒఆర్‌డి ఒంగోలు అన్నమ్మ, అంగన్‌వాడీలు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న బైకు ..
- ఒకరు మృతి
- మరొకరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మృతిచెందిన హరిబాబు

ఆర్‌టిసి బస్సును బైక ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని దరిమడుగు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మార్కాపురం నుంచి మాచర్లకు ఆర్‌టిసి బస్సు వెళ్తంది. అదే సమయంలో శ్రీపూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట పునరావాస కాలనీ నుంచి మార్కాపురం వైపు వస్తున్న బైక ఆదుపుతప్పి బస్సును ఢీకొంది. దీంతో మార్కాపురం మండలం దరిమడుగు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, దొనకొండ గ్రామానికి చెందిన హరిబాబు (21)కు గాయాలయ్యాయి. క్షతగ్రాతులను 108 వాహనంలో మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హరిబాబు మృతిచెందాడు. మార్కాపురం రూరల్ ఎస్ఐ ఎం. వెంకటేశ్వరనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

పొదిలిలో పట్టపగలే చోరీ

పొదిలి: స్థానిక విశ్వనాథపురంలోని వెంకయ్య స్వామి దేవస్థానం సమీపంలోని ఓ ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలకొట్టి లోనికి ప్రవేశించిన ఇంట్లో దాచిన బంగారం, వెండి ఆభరణాలు, రూ.25ను అపహరించారు. ఇంటి యజమాని సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఓబులక్కపల్లె గ్రామంలో దసరా ఉత్సవాలు పాల్గొనేందుకు కుటుంబ సభ్యులు అందరూ కలిసి వెళ్లారు. అనంతరం ఇంటికి వచ్చేసరికి తలుపు తాళాలు పగలకొట్టి ఉన్నాయి. ఇంట్లోలోని వెళ్లి చూడగా ఇంట్లోని బంగారం, వెండి ఆభరణాలు, రూ.25 వేల నగదు కనిపించలేదు.దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

గాయపడిన వ్యక్తి మృతి

అద్దంకి: అద్దంకిలోని భవానీ సెంటర్‌లో ఈనెల 14న ఆటో, బైకు ఢీకొన్నాయి. ఈఘటనలో ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన గద్దెల పున్నారావుకు గాయా లయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ పున్నారావు శనివారం మృతిచెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరించారు. ప్రజలు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తొలుత మాజీ సర్పంచి ఉలవ గోపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఏసేబు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, వైసిపి రాష్ట్ర

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, వైసిపి సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, వైసిపి నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె.నూర్జాహాన్ బేగం, గొలమారి చెన్నారెడ్డి, శ్రీను, కాంట్రాక్టర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, గూడూరి వినోద్ కుమార్, కృష్ణ, ఇఒఆర్‌డికృష్ణ, ఎఐ జైనులాబ్దీన్, వైసిపి నాయకులు కె వెంకటేశ్వర్లు, ఉలవ పెద్దబ్రహ్మయ్య, కె చిన్న వెంకటేశ్వర్లు, గోగినేని మునులయ్య, కల్లూరు బసవయ్య, ఉప్పలపాడు గ్రామ వైసిపి అధ్యక్షుడు కె. చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -కనిగిరి

మాట్లాడుతున్న జెవివి నాయకులు మాలకొండారెడ్డి

చెకుముకి సైన్సు సంబరాలను జయ ప్రదం చేయాలని జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు వి. మాలకొండా రెడ్డి తెలిపారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం మండ్లా శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచన శక్తిని, సజనాత్మకతను, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడానికి, మూఢనమ్మకాలు తొలగించడానికి గత 33 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబరాలు 10న పాఠశాల స్థాయి, 30న జిల్లా స్థాయి, డిసెంబర్ 17న రాష్ట్రస్థాయిలో చెకుముకి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు పి.స్వరూప రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాస రెడ్డి, జడ్డు రమణయ్య మహిళా విభాగం నాయకులు షేక్ బషీరా తదితరులు పాల్గొన్నారు.

మరో 8 మంది అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

మండలం ముక్తినూతలపాడు గ్రామ శివారులో ఎన్‌హెచ్ 16 రోడ్ కు ఆనుకొని ఉన్న పొలాలు సర్వే నెంబర్ 163,164లోని భూమికి డిమాండ్ పెరిగి రెట్లు పెరగడంతో నిందితులు ఒంగోలు తహశీల్దార్ కార్యాలయం నుంచి సమాచారహక్కు చట్టం ద్వారా ఆ భూములకు సంభందించిన డాక్యుమెంట్స్ పొందారు. యజమానుల వివరాలు సేకరించుకొని నకిలీ వీలునామాలు, అగ్రిమెంట్లు తయారుచేసుకొని సర్వే నంబర్ 163/3ఏ 2 ఎకరా 29 సెంట్లు భూమిని అక్రమించుకోవాలని పథకం ప్రకారం యజమానిని చుట్టూ నిర్మించి వున్న కాంపౌండ్‌ను జెసిబితో పడగొట్టడంతో రూ.9 లక్షలు నష్టం కలిగినట్లు యజమాని ఎర్రా రాంబాబు ఫిర్యాది మేరకు తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీంతో ఎస్‌పి ఆదేశాల మేరకు సిట్ బృంద సభ్యులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టు ద్వారా రిమాండ్‌కు పంపారు.

విచారణ మరింత వేగవంతం

నకిలీ డాక్యుమెంట్లతో జరిగిన భూఆక్రమాలపై విచారణను మరింత వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు సిట్ అధికారులకు సూచించారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్న తీరు, వివిధ శాఖల సహకారం, సమన్వయంపై శనివారం ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకుని ఆది, సోమ, మంగళవారాలు సెలవులు వచ్చినప్పటికీ దర్యాప్తు ప్రక్రియకు ఎలాంటి ఆటంకం లేకుండా పోలీసు అధికారులకు సహకరించేలా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖల నుంచి సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఏఎస్‌పి (క్రైమ్) శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, కనిగిరి డిఎస్‌పి రామరాజు. దర్శి డిఎస్‌పి అశోక్ వర్ధన్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఒంగోలు తహశీల్దార్ మురళి పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధరేదీ?

(మొదటిపేజీ తరువాయి)

ధరకు కొనుగోలు చేస్తారని రైతులు ఆశిస్తున్నారు. సకాలంలో సీసీఐని రంగంలోకి దింపాలని రైతులు కోరుతున్నారు.

దిగుబడులు తగ్గుతాయి

పాశం వెంకట నారాయణ, రైతు,

ఈ ఖరీఫ్‌లో ఐదెకరాల్లో పత్తిని సాగు చేశా. ఎకరానికి ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చేలా లేదు. సకాలంలో వర్షాలు పడక పత్తికాయలు ఊరలేదు. తొలితీత పత్తిని ఇంట్లో నిల్వ చేశా.. సీసీఐ కేంద్రాలు తెరిస్తే దళారులు గిట్టుబాటు ధర పెంచుతారు.

పెట్టుబడులు కూడా వచ్చేలా లేవు..

దేశావత్ వెంకటేశ్వర్లు నాయక్, రైతు,

రైతులు సాగు చేసిన పత్తి పంటకు ఈ ఏడాది పూర్తిగా దిగుబడులు తగ్గాయి. దీనికి తోడు పెట్టుబడులు పెరిగాయి. దీంతో క్వింటా రూ.ఆరు వేలకు అమ్మితే పెట్టుబడులు కూడా తీరవు. గతేడాదిలా క్వింటా పత్తికి కనీసం రూ.12 వేలు ధర పలికితేనే పెట్టుబడులు తీరతాయి. లేకుంటే అప్పులపాలు కాక తప్పదు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-పిసిపల్లి

ఉపాధిహామీ పథకం కూలీల హాజరు పట్టి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని డ్వామా పీడీ సీనారెడ్డి తెలిపారు. కొలతల్లో కూడా ఎలాంటి హెచ్చు తగ్గులు లేకుండా చూడాలన్నారు. స్థానిక ఉపాధిహామీ పథకం కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉపాధి చూపించేందుకు పండ్ల తోటలు నాటుకొని ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎపిఒ గడ్డం రాంబాబు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో రూ.12.68 కోట్ల మేర పనులు నిర్వహించినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. రైతులు జామ మొక్కలను పెంచుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి కె.మన్మథరావు, జిల్లా విజిలెన్స్ అధికారి యూన్సీలక్ష్మి అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్, ఎపిఒ కె.సుబ్బారావు, సిసిలు సత్యనారాయణ, కోటయ్య, టిఎలు, ఎఫ్‌ఎలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పరిమి వెంకటరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
ఒ.ఎస్. 639/2022
బిట్వీన్:
కోశ వెంకట నరసింహారావు -వాది
AND
చెల్లూరి వెంకటరమణ & Others
-ప్రతివాదులు
టు:
చెల్లూరి బాబూరావు, S/o. కామరాజు, డో.నెం. 6-236, శివరాజనగర్, దర్శి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
-2వ ప్రతివాది
వాది పై దావా షెడ్యూల్ ఆస్తి స్వాధీన అనుభవాలతో ప్రతివాదులు కలుగ చేసుకోనకుండా పర్మినెంట్ యింజక్షన్ కోరుతూ వాది పై దావాని ప్రతివాదులపై దాఖలు చేసినారు. సదరు దావా పరిహారములపై 2వ ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట ది. 3-11-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు మనవి చేసుకొనవలెను. ఆవిధంగా చేయనిచో 2వ ప్రతివాది పరోక్షంలో దావా తీర్మానించబడును.
వి.వి.నాగేష శర్మ
వాది అడ్వకేట్, పిండిప్రోలువారి వీధి కాకినాడ, సెల్: 9912240509

శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి

ఆందోళన చెందుతున్న ప్రజలు

ప్రజాశక్తి - పంగులూరు

నాగార్జునసాగర్ కాలువపై కట్టిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. దానిపై ప్రయాణించే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. మండలంలోని రామకూరు పక్కనే ఉన్న నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్‌పై సుమారు 55సంవత్సరాలు క్రితం బ్రిడ్జిని నిర్మించారు. అద్దంకి నుండి రామకూరు, వలపర్ల, కొనంకి మీదగా వెళ్లే బస్సులతో పాటు రామకూరు కొండ నుండి తరలించే గ్రావెల్ లారీలు, స్కూల్ బస్సులు మొదలైనవి ఈ బ్రిడ్జిపైగా వెళ్తాయి. ఈ బ్రిడ్జి వెడల్పు లేకపోవడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు నిలిచిపోవాల్సిన పరిస్థితి ఉంది. 50సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి కావడంతో బ్రిడ్జి బాగా శిథిలావస్థకు చేరింది. పైగా నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్‌పై నిర్మించడం వలన ఈ కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగితే ఈ కాలువలో పడతారని ప్రజలు భయపడుతున్నారు. ఈ రోడ్డులో నిరంతరం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వెడల్పు లేకపోవడంతో అనేకసార్లు వాహనాలు తగిలి ప్రక్కనున్న గోడలు విరిగిపోయాయి. వాహన దారులు ఇక్కడ జాగ్రత్తగా ప్రయాణం చేయాల్సి ఉంది. ఈ రోడ్డులో వాహనాలతో పాటు రామకూరు గ్రామం నుండి సుమారు 100మంది విద్యార్థులు సైకిళ్లపై వలపర్ల పాఠశాలలకు వెళతారు. సైకిల్‌పై వెళ్లేటప్పుడు ఎక్కడ పడతామోనని ఆందోళన చెందుతున్నారు. పైగా రామకూరు నుండి వలపర్ల గ్రామం వరకు రోడ్డు కూడా బాగాలేదు. తారు లేచిపోయి గ్రావెల్ బయటపడింది. గుంటలు గుంటలుగా ఏర్పడి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులుగా ఉంది. అధికారులు తక్షణమే కొత్త బ్రిడ్జి నిర్మించి రామకూరు, వలపర్ల రోడ్డును పునర్నించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన వంతెన

రోడ్డు ప్రమాదంలో వెంకటేష్‌కు గాయాలు

ప్రజాశక్తి - చీరాల

వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి కరణం వెంకటేష్ బాబు మండలంలోని బోయినవారిపాలెంలో శనివారం ఉదయం ప్రమాదానికి గురయ్యారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన పోలీసు అమరవీరుల దినోత్సవంకు హాజరై తిరిగి వచ్చారు. బోయినవారిపాలెంలో మాజీ జెడ్పిటిసి బోయిన వెంకన్న మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు బోయినవారిపాలెం వెళ్లేందుకు ప్రయత్నించారు. రైల్వే గేటు వేసి ఉన్నారు. అదే సమయంలో జగనన్న ఆరోగ్య సురక్ష, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉండటంతో గేటు తీసేవరకు వేచి ఉండే సమయం లేకపోవడంతో ఆయన తనకారు దిగి గేటు దాటి వైసిపి కార్యకర్త యర్రాకుల బాపిరాజు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. అదే సమయంలో ఎదురుగా వేగంతో వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు వెంకటేష్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో వెంకటేష్ బైక్‌పై నుండి రోడ్డుపై పడిపోవడంతో చేతికి, కాలుకి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిగా పట్టణంలోని ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వెంటనే ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. ఆయనకు వైద్య సేవలు అందించిన వైద్యులు వెంకటేష్ చేతికి స్వల్ప గాయం అయినప్పటికి మోకాలుకు మాత్రం ఆపరేషన్ అవసరమని చెప్పినట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని, ఎవరు అధైర్య పడవద్దని ఆయన అనుచరులు అంటున్నారు. ప్రమాదం గురించి తెలిసిన వెంకటేష్ అనుచరులు, సన్నిహితులు, నాయకులు ఒంగోలు హాస్పిటల్ చేరుకొని వెంకటేష్‌ను పరామర్శించారు.

ఒంగోలు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకటేష్

జిపిఎస్‌తో సిపిఎస్ ఉద్యోగులకు నష్టం

ప్రజాశక్తి - బాపట్ల

జిపిఎస్ విధానం వల్ల సిపిఎస్ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షురాలు ఎస్ కల్పన అన్నారు. ఏపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల ఆశలను ఆడి ఆయాశలు చేస్తూ జిపిఎస్ చట్టం అమలకు గేజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు బాజీ పటాన్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దుచేస్తానని ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. ఈ సందర్భంగా ఏపి సిపిఎస్‌ఈఎ బాపట్ల జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎం జోష్ బాబు, జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూతలపాటి మార్క్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎ జాకబ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎ శ్రీనివాసరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం వీరరాఘవ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లు బాజీ పఠాన్, కె పార్థసారథి, డి నాగేశ్వరరావు, పి నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అజయ్ ఫణి శర్మ నియమితులయ్యారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తున్న ఉద్యోగులు

వైసిపిని ఇంటికి సాగనంపుదాం

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్రంలో వైసిపి అన్యాయపు పాలన కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తుందని టిడిపి ఇన్ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొత్తపేట ప్రధాన రహదారిలోని చుండూరుపాలెం, శ్రీనివాసపురం నందు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు విష్ణుమొలకల మధుబాబు, తెల్ప్రోలు నాగేశ్వరావు, అడ్డగడ రామయ్య, నాసిక వీరభద్రయ్య, చుండూరు శ్రీనివాసరావు, కౌతరపు జనార్ధనరావు, చుండూరు సుబ్బారావు, గజవల్లి శ్రీనివాసరావు, ఉసురుపాటి సురేష్, గంజి పురుషోత్తం, అనపర్తి రత్నబాబు, కొండ్రు రత్నబాబు, పులిపాటి అశోక్, అంగిరేకుల వెంకటేశ్వరరావు, గోలి సుబ్రహ్మణ్యం, కుంచాల రామాంజనేయులు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, గరికిన చిన్న, పంచమర్తి శ్రీనివాసరావు, గుంటి మల్లికార్జున, గోలి సుబ్రహ్మణ్యం, ఆకురాతి రవీంద్ర, గరికిన బాలాజీ, మలిశెట్టి లక్ష్మయ్య, బోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్ఛార్జి కొండయ్య

నూతన ఆర్డీఓ హేలషోరోన్‌ను అభినందిస్తున్న తహశీల్దార్

ఆర్డీఓ షోరోన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

నూతన ఆర్డీఓగా బిఎస్ హేలషోరోన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన జగన్నాథం పార్థసారథి బదిలీపై వెళ్లడంతో ఆస్థానంలో ఆమె బదిలీపై వచ్చారు. 2022గ్రూప్ వన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఆమెకు తాసిల్దార్ శ్రీ చరణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రేపల్లె డివిజన్లో సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. రెవిన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న పిడిఎం వాణిశ్రీ

ఎటిఎం మోడల్ ద్వారా ఆదాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎటిఎం మోడల్ ద్వారా నెలనెలా ఆదాయం పొందవచ్చునని జడ్పీఎన్ఎఫ్ ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ సూచించారు. మండలంలోని చింతమోటు గ్రామంలో శనివారం ఎఫ్ఎస్ వెంకటేశ్వర నాయక్ ఏర్పాటు చేసిన మోడల్‌ను ఆమె పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఎటిఎం మోడల్‌ను సిద్ధం చేసుకుంటే తద్వారా ప్రతి నెల ఆదాయం పొందవచ్చని అన్నారు. వాణిజ్య పంటల్లో అంతర్గత పంటలను సాగు చేస్తే ఈ ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఎటిఎం మోడల్‌ను పర్యవేక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ఐసిఆర్పి ఎంటి బాల, ఎల్1 శివ నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

రీసర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

నెలాఖరులోపు భూముల రీ సర్వే పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి సిబ్బందికి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్లు, ప్లానింగ్ సెక్రటరీలతో శనివారం సమీక్ష నిర్వహించారు. పట్టణంలో చేపడుతున్న సర్వేపై పలు అంశాలను చర్చించారు. పట్టణంలోని ఇళ్లను, ఖాళీ స్థలాలను, ప్రభుత్వ భవనాలను ఆన్లైన్లో పొందుపరిచేందుకు రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి భద్రత ఏర్పడుతుందని అన్నారు. ఆన్లైన్లో ఇంటి యజమానికి సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది వచ్చిన సమయంలో ఇంటి యజమానులు సరైన డాక్యుమెంట్ల జిరాక్స్‌లు అందజేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేసి నెలాఖరులోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ఓ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

531 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - పర్చూరు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మండలంలోని అన్నంభొట్లవారిపాలెంలో శనివారం నిర్వహించారు. 531మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్, ఎంపిటిసి చెన్నుపాటి రమాదేవి, ఎంఇఓ వెంకటరామయ్య, పంచాయతి కార్యదర్శి కె రాణి, నెల్లూరి అనంతమ్మ పాల్గొన్నారు.

బోయిన వెంకన్నకు నివాళి అర్పిస్తున్న ఆమంచి

వెంకన్న మృతికి నివాళి

ప్రజాశక్తి - చీరాల

మాజీ జెడ్పిటిసి సభ్యులు బోయిన వెంకన్న కుటుంబ సభ్యులను పర్చూరు వైసిపి ఇన్ఛార్జ్, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. వెంకన్నకు నివాళులు అర్పించారు. మండలంలోని బోయినవారిపాలెంలో వెంకన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమంచి వెంట మేడిబోయిన బలరామిరెడ్డి, గోలి వెంకటరావు, జంగిలి సుబ్బారావు, పెరుగు స్వాములు, కనపర్తి భజ్జి బాబు, కోటి దాసు, ఉప్పులూరి విజయ భాస్కర్ రెడ్డి ఉన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామంలోని ఆశ్రయం వృద్ధాశ్రమంలో అనకాపల్లికి చెందిన హెల్పింగ్ హార్ట్ ఫర్ ద నీడీ సహకారంతో శనివారం అన్నదాన చేశారు. వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న భాస్కర్, శ్రీలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివాహ దినోత్సవం జరుపుకుంటున్న భాస్కర్, శ్రీలక్ష్మి దంపతులకు హెల్పింగ్ హార్ట్ ఫర్ ది నీడీ సంస్థ వారికి ఆశ్రమ వృద్ధులు, సిబ్బంది, యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

యాచకులకు బట్టలు అందజేస్తున్న చిన్నారులు

యాచకులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - శింగరాయకొండ

మండలంలోని శానంపూడి గ్రామానికి చెందిన పంతగాని వెంకటవరుణ్‌తేజ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రహదారుల వెంబడి ఉన్న మతి స్థిమితం లేని యాచకులకు దుప్పట్లు, ఆహారం శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మతిస్థిమితం లేకుండా విశ్రాంతి షెల్టర్ లేందు జీవితం వెళ్లబుచ్చు తున్న యాచకులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భాష అర్థం కాక సైగలు రూపంలోనే మన భావాలు అర్థం చేసుకునే యాచకునికి చిన్నారులతో దుప్పట్లు భోజనం అందజేస్తున్న సమయంలో ఒక్కసారిగా పిల్లలను కౌగిలించుకొని కన్నీళ్లు పెట్టుకోవడం చాలా బాధ అనిపించింది.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి - మార్కాపురంరూరల్

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని మార్కాపురం పట్టణ, గ్రామీణ ఎస్ఐలు పి. కోటేశ్వరరావు ఎం. వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందిని స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ పి. సువర్ణ, ట్రాఫిక్ ఎస్ఐ కష్ణయ్య, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని యర్రగొండపాలెం ఎస్ఐ కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ కోటయ్య మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాల్లో అనేకమంది పోలీసులు ప్రాణాలను కోల్పోయారని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **దర్శి :** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని సిఐ రామకోటయ్య తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసు స్టేషన్ వద్ద నుంచి గడియార స్తంభం సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది త్యాగాలు వెలకట్టలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు ఎస్ఐలు రామకృష్ణ, వైవి. రమణయ్య, కృష్ణయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **కనిగిరి :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుంచి పామూరు బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎస్ఐ మాధవరావు మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది జవాన్లు తమ ప్రాణాలను అర్పించారన్నారు. ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,కరాటే మాస్టారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

దర్శిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

మురుగునీటి సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి-టంగుటూరు

ఇళ్ల మధ్యలో నున్న మురునీటి గుంట నుంచి వచ్చే దుర్గంధంతో అల్లాడిపోతున్నట్లు తూర్పు పోతుల చెంచయ్య నగర్ సమీపంలోని పిచ్చిగుంట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు కాలనీ వద్దకు శనివారం వచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు అశోబాబు ఎదుట తమ ఆవేదనను వెళ్లగక్కారు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉందన్నారు. అధికారుల వద్ద అనేకమార్లు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేదన్నారు. సమస్యను మీరైనా పరిష్కరించాలని అశోక్ బాబుకు విన్నవించారు. గుంటలో మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు వ్యాధుల బారీన పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి మురుగు నీటి గుంతను పూడ్పించాలని వేడు కున్నారు. దీంతో స్పందించిన అశోక్‌బాబు మాట్లాడుతూ మురుగునీటి గుంట సమస్యన ౧కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అధికారులతో చర్చించి సమస్యను శాశ్వతంగా పరిష్కార మయ్యేలా తగు చర్యలు తీసుకుంటా మనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకటరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మురుగునీటి గుంటను పరిశీలిస్తున్న అశోక్‌బాబు

సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

ఉడుముల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిగా విఫల మైనట్లు యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్‌ఎంపిపి కందుల వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించేందుకు అధికారులు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. అయితే కొన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతి మూడు నెలల కొకసారి నిర్వహించే మండల పరిషత్ సమావేశానికి కొంతమంది అధికారులు గైర్హాజరైనట్లు తెలిపారు. వారికి మెమోలు జారీ చేయాలని ఎంపిడిఒ మరియదాసను కోరారు. ఈ సమా వేశంలో వైస్ ఎంపిపి కోట్ల నరసమ్మ, జడ్‌పిటిసి వాగ్యా నాయక్, తహశీల్దార్ దాసు, ఎంపిడిఒ మరియదాసు, పిఆర్ ఎఒ నాగప్ప, పశు వైద్యాధికారి నాగుల మీరా, ఎఒ నిర్మలాదేవి, వైద్యాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి

గాడి తప్పుతున్న సచివాలయ వ్యవస్థ

- సమయ పాలన పాటించని సిబ్బంది

- ప్రజలకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - కనిగిరి

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కావాలి. ప్రజల చెంతకే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ గాడితప్పుతోంది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన సచివాలయాలు సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో వెలవెలబోతున్నాయి. ఫీల్డ్ వర్క్, సమావేశాలు, క్యాంపులు పేరుతో డుమ్మా కొడుతుండడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.

ఖాళీ కుర్చీలు దర్శనం...

కనిగిరి మండలం పునుగోడు, బొమ్మిరెడ్డిపల్లి, తాళ్లూరు, గుడిపాడు గ్రామ సచివాలయాలను శనివారం సందర్శించగా పరిశీలించగా సిబ్బంది నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపించింది. ఖాళీ కుర్చిలే దర్శనమిచ్చాయి.

- ఉదయం 11 గంటలకు పునుగోడు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే విధులకు హాజరయ్యారు. రెవెన్యూ, సర్వే సిబ్బంది కోసం ప్రజలు ఎదురు చూశారు. వారు రాకపోవడంతో చివరకూ ప్రజలు వెనుదిరిగా వెళ్లారు.

ఖాళీ కుర్చీలు దర్శమిస్తున్న బొమ్మిరెడ్డి పల్లి సచివాలయం

బొమ్మిరెడ్డిపల్లిలో ఒకే ఒక్కడు

బొమ్మిరెడ్డిపల్లి సచివాలయంలో ఉదయం 11:30 గంటలకు డిజిటల్ అసిస్టెంట్ ఒకరు మాత్రమే విధులలో ఉన్నారు. మిగిలిన సిబ్బంది లేకపోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్, వెటర్నరీ సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

తాళ్లూరులో విఆర్ఒ, సర్వే సిబ్బంది డుమ్మా..

తాళ్లూరు గ్రామ సచివాలయ విఆర్ఒ, సర్వే సిబ్బంది విధులకు డుమ్మా కొట్టారు. దీంతో వారి కోసం వచ్చిన ప్రజలు 12 గంటల వరకూ చూశారు. అప్పటికీ వారు రాకపోకవడంతో నిరుత్సాహంతో వెనుదిరిగారు.

గుడిపాడు సచివాలయంలో ఇద్దరే...

మధ్యాహ్నం 12.45 సమయంలో మహిళా పోలీస్ మాత్రమే విధులలో ఉన్నారు. కొద్ది సమయం తర్వాత వెల్ఫేర్ అసిస్టెంట్ వచ్చాడు. దీంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వివిధ సేవల కోసం సచివాలయానికి వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. కొంతమంది సిబ్బంది ఫీల్డ్ వర్క్, క్యాంపులు, మీటింగులు పేరుతో విధులకు గైర్హాజరయ్యారు. మూమెంట్ రిజిస్టర్లలో కూడా నమోదు చేయకపోవడం కొసమెరుపు. సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరుపై ఎంపిడిఒ మల్లికార్జున రావును వివరణ కోరగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది తమ శాఖల అధికారుల ఆదేశాలతో సమావేశాలకు, కార్యక్రమాలకు వెళుతున్న కారణంగా సచివాలయాల్లో కనిపించని పరిస్థితి ఎందన్నారు. సచివాలయం నుంచి బయటకు వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉందన్నారు. సంబంధిత అధికారికి సమాచారం అందించాల్సి ఉందన్నారు. అలా చేయకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- కొమరోలు

కొమరోలు గ్రామంలోని శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాతా ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు శనివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వైసిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సారె వెంకట నాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

'చదవడం నాకిష్టం'

ప్రజాశక్తి-టంగుటూరు

టంగటూరు శాఖా గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తక పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు జడ్‌పిహెచ్ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుడు నాగమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** స్థానిక శాఖా గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత విజిటబుల్స్ ఫ్లవర్ కటింగ్ చేయించారు. పద్యాలు పాడించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు పోలమ్మ, నారాయణ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

రైతుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, పంచాయతీ రాజ్ డిఇఇ రవిబాబు తెలిపారు. టంగుటూరు-4 సచివాలయం పరిధిలో రూ. 21.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఇ రవిబాబు, ఎఇ కోట శ్రీహరి, ఎఒ స్వర్ణలత, వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఉప్పలపాటి శివరామరాజు, పుట్టా వెంకట్రావు, ఎంపిటిసి కొమ్ము ప్రభుదాసు, వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, విఎఎలు శృతి, జహీర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడవులను సంరక్షించాలి : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - కనిగిరి

అడవుల సంరక్షణలో ఉద్యోగుల బాధ్యతాయుతంగా, జవాబు దారీతనంగా పనిచేయాలని జిల్లా అటవీశాఖ అధికారి జి. శ్రీనివాస్ తెలిపారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో కనిగిరి అటవీ రేంజ్, బేస్తవారిపేట అటవీ రేంజ్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భూములు ఆక్రమణలకు గురైతే ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. అడవుల్లో పచ్చని మొక్కలను పెంచి వన్యప్రాణులని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్షాలు పడినప్పుడు మొక్కలు నాటాలన్నారు.అటవీ సంపదను అక్రమార్కుల బారిన పడకుండా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి రేంజ్ ఆటవీ శాఖాధికారి రామిరెడ్డి,డిఆర్ఒ తులసి రాం, పిసిపల్లి డిఆర్ఒ రెడ్యా నాయక్, పామూరు డిఆర్ఒ వెంకట సుబ్బయ్య, బేస్తవారిపేట ఆటవీశాఖ అధికారులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందక ఎండుతున్న వరి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఖరీఫ్ సీజన్ రైతులు సాగు చేసిన వరి పొలాలకు సాగునీరు అందక ఎండిపోతుంది. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరి పైరుకు నీరు లేకపోతే పూర్తిస్థాయిలో కంకి బయటికి వచ్చే పరిస్థితి లేదని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్న పదిహేను వేల ఎకరాలలో రైతులు సాగు చేసిన వరి పంట దాదాపు 40శాతంపైగా సాగు నీరు అందక ఎండిపోతుందని రైతులు చెబుతున్నారు. అద్దేపల్లి బాడవ పొలాలు, పెదపులివర్రు, పల్లెకోన, రాచూరు వంటి గ్రామాలలో ప్రస్తుతం పొలాలు నీరు లేక బీటలు వారి కనిపిస్తున్నాయి. దీంతో రైతు కంట కన్నీరు పెడుతున్నారు. ఇప్పటివరకు వేలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంట మరో నెల రోజుల్లో చేతికందే తరుణంలో నీరు లేకపోవడంతో పెట్టుబడి మొత్తం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి కాలువలకు విడుదల చేసే అరకొర నీరు కాలువల సమీప ప్రాంతాల్లోని పొలాలకు మాత్రమే అందుతున్నాయని, చివరి భూములకు నీరు రాక పైరు కూడా ఎండిపోతుందని వాపోతున్నారు. డెల్టా ప్రాంతంలో సాగు చేసే భూమిలో 70శాతం పైగా కౌలు రైతులే ఉన్నారు. వీరిలో కూడా అధిక శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ వారే ఉండటం గమనార్హం. నీరు లేక పంటలు ఎండిపోతే తీవ్రంగా నష్టపోయేది వీళ్లే. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సాగు చేసే వరి పంట గిట్టుబాటు కాకపోతున్నప్పటికీ కౌలు సాగుకే అలవాటు పడిన అనేకమంది అప్పులు చేసి మరి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. వ్యవసాయ కూలీలుగా ఉన్న వీరంతా కౌలు పొలంలో కూలి చేసుకునైనా ఎంతో కొంత మిగిల్చుకొని జీవన సాగించవచ్చనే దృక్పథంతో కౌలు భూములు సాగు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం ఏ పథకం వచ్చినా రైతులకే అందజేయడం వలన కౌలుదార్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం కౌలుదార్లకు చట్టాలు చేసినప్పటికీ అవి ఏమాత్రం ఉపయోగపడటం లేదని, కౌలుదార్ల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నారు.

నీళ్లులేక నెర్రెలిచ్చిన వరి మాగాణి భూమి

ప్రిలిమ్స్ అర్హతకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బాపట్ల

జె రాజ్‌దెబోరా

రాష్ట్రంలో సామాజిక, విద్య, ఆర్థిక పరమైన బలహీన వెనుక బడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం అనే కొత్త పథకాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజ్ దెబోరా శనివారం తెలిపారు. యుపిఎస్సీ నిర్వహించే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీ క్షల్లో అర్హత సాధించిన వారికి రూ.1లక్ష నగదు ప్రోత్సాహ కం, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50 వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తారని తెలిపారు. 2023 లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు రూ.లక్ష నగదు ప్రోత్సాహకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ, తెలియజేశారని ఆమె తెలిపారు. అర్హులైన అభ్యర్థులు jnanabhumi.ap.gov.in పోర్టల్లో అందించిన వెబ్ లింక్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులను నవంబరు 4లోగా నమోదు చేసుకోవాలని కోరారు.

సీతారావమ్మకు నివాళి అర్పిస్తున్న ఎంపి నందిగం సురేష్

సీతారావమ్మకు పలువురి నివాళులు

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గ వైసిపి మాజీ ఇంచార్జ్ రావి రామనాథంబాబు మాతృమూర్తి రావి సీతారావమ్మ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బాపట్ల ఎంపీ నందిగం సురేష్, రాష్ట్ర సహకార ప్రధాన సలహాదారుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, వైసీపీ పర్చూరు ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్, వైసీపీ చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి ఉన్నారు. అనంతరం సీతారావమ్మకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరమని ఎంఎల్ఎ కెపి నాగార్జునరెడ్డి అన్నారు స్థానిక జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం జరిగిన వైద్య శిబిరం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఛైర్మన్ చిర్రంచెర్ల బాలమురళీకృష్ణ, మీర్జా షంషీర్ అలీబేగ్, వైస్ ఛైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎఎంసి ఛైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, కమిషనర్ గిరి కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ కే రాహుల్, కౌన్సిలర్ కొత్త కృష్ణ పాల్గొన్నారు.

పోలీసు అమర వీరుల వారోత్సవ ర్యాలీలో ఎస్ఐలు

పోలీస్ అమరవీరుల ర్యాలీ

ప్రజాశక్తి - శింగరాయకొండ

పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శింగరాయకొండలో ర్యాలీ శనివారం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి మొదలైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండు, కందుకూరు రోడ్డు మీదగా తిరిగి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చింది. శింగరాయకొండ ఎస్ఐ శ్రీరామ్, జరుగుమల్లి ఎస్ఐ శ్రీనివాసరావు, టంగుటూరు ఎస్ఐ ఎస్‌కె ఖాదర్‌బాషా, ఎఎస్ఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ బేగ్, ఎస్‌కె మొహిదీన్‌తోపాటు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణ మందులు పంపిణీ

ఎలుకల మందు పంపిణీ చేస్తున్న సర్పంచి దారా కిరణ్మయి

ప్రజాశక్తి - బట్టిప్రోలు (వేమూరు)

వేమూరు మండలంలోని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం శనివారం జరిగింది. బ్రోమోడియాలోన్ కలిపిన మందును ఎలుకల నివారణకు పొట్లాలు కట్టి రైతులకు అందజేశారు. బలిజపల్లి రైతు భరోసా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయశాఖ కమీషనరేట్ నుండి స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్, బాపట్ల ఎడిఓ సత్తార్ సార్, డిడిఎ ఉష, ఎఒ సునీత హాజరై బ్రోమోడియాలిన్ మందు, నూనె కలిపిన నూకలను పొట్లాలుగా కట్టి రైతులకి అందజేశారు. రైతులు అందరు ఒకేసారి ఎలుక మందు పెట్టడం వలన మాత్రమే ఎలుకల నివారణ సాధ్యం అవుతుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

రేపల్లె : ఎలుకలు నివారణకు ప్రతి రైతు కృషి చేయాలని ఎఒ వాగోలు బుష్ కోరారు. మండలంలోని 24రైతు భరోసా కేంద్రాలలో ఎలుకలను నివారించే మందును అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రతి రైతుకు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. అన్ని గ్రామాల్లో రైతులు ఒకేసారి ఎలుకలను నివారించడానికి చర్యలు చేపట్టడం వల్ల మొత్తం ఎలుకలు చనిపోవడానికి అవకాశం ఉందన్నారు. రైతులు విత్తనం వేసిన నాటి నుంచి అమ్మకం అయ్యే వరకు ఎలుకలు రైతులను ఎంతగానో నష్టపరుస్తున్నాయని అన్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఎలుకల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకున్నట్లు తెలిపారు.

భట్టిప్రోలు : రైతులు సామూహికంగా ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని సర్పంచి ధారా రవికిరణ్మయి సూచించారు. స్థానిక ఒకటి, రెండు రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఉచితంగా బ్రోమోడైలిన్ ఎలుకల మందును అందజేశారు. రైతు భరోసా కేంద్రం1లో సర్పంచి రవికిరణ్మయి రైతులకు అందజేయగా రైతు భరోసా2లో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. రైతులంతా సామూహికంగా నివారణ చేపడితేనే ఎలుకల నిర్మూలన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ జె మీరయ్య, విఎఎలు రజని, మైత్రి, నాయకులు చెన్నయ్య, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కర్లపాలెం : రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణకు మందులు వాడినప్పుడే పంట పొలాలను రక్షించుకోవచ్చని నల్లమోతువారిపాలెం ఎంపిటీసీ, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు. గ్రామంలోని రాధాకృష్ణ నగర్ రైతు భరోసా కేంద్రం దగ్గర రైతులకు ఎలుకల నివారణ మందులు పంపిణీ చేశారు. రైతులు అందరూ సామూహికంగా ఎలుకల నివారణ మందులు వాడాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న మందును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు పంట పొలాలలో వచ్చే తెగుళ్లను కూడా ఎప్పటి కప్పుడు సచివాలయంలో అందుబాటులో ఉన్న అగ్రికల్చరల్ అసిస్టెంట్‌కి తెలిపి సరైన మందులు వాడుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం అగ్రికల్చరల్ అసిస్టెంట్ నవ్యశ్రీ, కార్తీక్, మోహన్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు (వేమూరు) : ఎలుకల నిర్మూలనకు వాటి జీవ బొరియలను గుర్తించి దానిలో బ్రోమెడియోలిన్ మందును వేయాలని ఎఒ సునీత సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు బ్రోమెడైలిన్ మందులను అందజేసిన అనంతరం దానిని వినియోగించే పద్ధతిని పంట పొలాల్లోకి వెళ్లి రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు.

ఎలుకల నివారణ మందు అందజేస్తున్న రేపల్లె ఎఒ వాగోలు బుష్

దీపావళి దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - బాపట్ల

దీపావళి పండుగకు జిల్లాలో బాణసంచా విక్రయించేందుకు ఆసక్తి గల వ్యాపారులు తాత్కాలిక కాకర్స్ లైసెన్స్ కొరకు నవంబరు 4లోపు మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డిఆర్ఒ పివి రమణ తెలిపారు. దరఖాస్తుతోపాటు చిరునామా నిర్ధారణ నకలు, మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, జనన ధృవీకరణ పత్రం (18ఏళ్ళుపైన ఉండాలి), రూ.10స్టాంప్ పేపరుపై అఫిడవిట్ నోటరీ చేయించాలని తెలిపారు. వాణిజ్య శాఖ అధికారి ఎన్ఓసి తీసుకోవాలని తెలిపారు. పైన తెలిపిన ధృవ పత్రాలను దరఖాస్తుతో జతచేసి చీరాల, బాపట్ల, రేపల్లె, అద్దంకి మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, పోలీస్ ఇన్ స్పెక్టర్ల వ్యక్తిగత పర్యవేక్షణ, పరిశీలన చేసి దీపావళి సామగ్రి విక్రయించేందు సంబంధిత అధికారులు గుర్తించిన ప్రదేశాలలో విక్రయించేందుకు అనుమతినిస్తారని తెలిపారు. నవంబరు 10, 12 తేదీల వరకు బాణసంచా సామగ్రి అమ్మకాలకు అనుమతిస్తారని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా అగ్ని మాపక, రెవిన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయితీ, కమర్షియల్ టాక్స్ శాఖల అధికారులు స్వయంగా పర్యవేక్షించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారని తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు గ్రీన్ క్రాకర్స్ మాత్రమే విక్రయించాలని తెలిపారు. అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాల నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాణసంచా అక్రమ తయారీ, నిల్వలు చేయడం ప్రమాదంతోపాటు చట్టరీత్యా నేరమన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

టిడిపి కార్యకర్తకు నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వర్రే నాగేశ్వరరావు (65) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృత దేహానికి టిడిపి కన్వీనర్ మైనేని మురళీ కృష్ణ, సిపిఎం నాయకులు, సర్పంచి టి కృష్ణ మోహన్, టిడిపి నాయకులు వీరంకి చిట్టి బాబు, తోకలవారిపాలెం గ్రామ టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళి లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంఇఒలు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - చీమకుర్తి

మండలంలోని సిఆర్‌పిలకు ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు. స్థానిక ఎన్ఎస్‌పి కాలనీ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ1 ఎస్‌వెంకటేశ్వర్లు, ఎంఈఓ2 శివాజీ పాల్గొని మాట్లాడుతూ సిఆర్‌పిలకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. దసరా పండుగ రోజుల్లో నిత్యవసరాలు ఉపయోగపడ గలవని అన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు జె యాకోబు, శేషారావు, శ్రీనివాసరావు, హరిబాబు, సిఆర్‌పిలు ఏడుకొండలు, జయరావు, వెంకటరావు, వెంకట సుబ్బయ్య, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్ పాల్గొన్నారు.

స్పందన రద్దు

ప్రజాశక్తి - బాపట్ల

విజయదశమి పండుగ సందర్భంగా ఈనెల 23న సోమవారం స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేశామని కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీలు ఇవ్వడానికి జిల్లాలోని ప్రజలు ఎవరూ బాపట్లకు రావద్దని తెలిపారు. ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రజాశక్తి

7

ఆదివారం 22 అక్టోబర్ 2023

23 నుంచి 'మన పల్లెకు మన ఏలూరి'

రాజుగారిపాలెం నుండి యాత్రకు శ్రీకారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రభుత్వ అసమర్థ, అరాచక పాలనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మన పల్లెకు మన"ఏలూరి" కార్యక్రమాన్ని ఈనెల 23నుండి మార్టూరు మండలంలోని రాజుగారిపాలెం నుంచి పాదయాత్ర చేయనున్నట్లు టిడిపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి తిరుపతిరాజు తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

మార్టూరులోని టిడిపి కార్యాలయంలో శనివారం వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని 95పంచాయతీలలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులను రద్దు చేయడమే కాకుండా పేద ప్రజల ఆరోగ్యానికి ధీమాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను సైతం రద్దుచేశారని అన్నారు. కొమ్మమూరు కాలువ పరిధిలోని కృష్ణ వెస్ట్రన్ డెల్టాలో పంట పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాల వల్ల ఈ పరిస్థితులు తలెత్తాయని అన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు జాష్టి సాంబశివరావు, కామేపల్లి జనార్ధన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నదాత..కన్నీటి వ్యథ.!

(మొదటిపేజీ తరువాయి)

గుంటూరు వెళ్లి రైతులు ఇంజన్లు తెచ్చుకుంటున్నారు. పాత ఇంజన్లకు గిరాకీ వచ్చింది. అన్నీ బాగు చేసి అద్దెకు ఇస్తున్నారు. ఎక్కడికక్కడ కాలువల్లో, గుంటల్లో మిగిలి ఉన్న నీటిని పొలాలకు మళ్లించుకుంటున్నారు. ఇందుకు గంటకు రూ.350 చొప్పున రైతులు అద్దెకు తెచ్చుకున్న ఇంజన్లకు చెల్లిస్తున్నారు. సిపిఎం నేతలు శుక్రవారం కొమ్మమూరు కాలువ పరివాహక ప్రాంత భూముల్లో పర్యటించే నాటికే కాలువల్లో ఉన్న కొద్దిపాటి నీరు కూడా అడుగుకు చేరాయి. ఇంజన్లు పెట్టినా సాగునీరు పొలాలకు చేరే మార్గం లేదు. 2002లో ఒక్కసారి తమ పొలాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందని, తరువాత ఈ సీజన్‌లోనే సమస్య తలెత్తిందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏర్పడిన నీటి కొరత కారణంగా కారంచేడు మండలంలోనే 10 వేల ఎకరాల్లో వరి పైరును రైతులు కోల్పోయే పరిస్థితి తలెత్తింది. జిల్లా మొత్తంగా చూస్తే సుమారు 60 వేల ఎకరాల్లో వరి పంటకు సాగునీరందని పరిస్థితి ఉన్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతుల మధ్య నీటి కోసం ఘర్షణ

వరి పొలాలకు సాగునీరందించుకునే విషయంలో పలువురు రైతుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. వరి పైరు ఎండిపోతున్నందున ఎవరికి వారే తమ భూములకు నీరందించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో చివరి భూముల్లోని రైతులు తమ పొలాలకు నీరందక ఆందోళన చెందుతున్నారు. ఈ కారణంగా రైతుల మధ్య తగాదాలు వస్తున్నాయి. మూడు రోజుల క్రితం బంధువుల మధ్యే ఘర్షణ జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, జలవనరుల శాఖ అధికారులు స్పందించి వరి పైరును కాపాడేందుకు అవసరమైన నీటిని తక్షణమే రప్పించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సగానికి పైగా బీడుగా..

తిరుమలశెట్టి శంకర్, రైతు, స్వర్ణ

ఈ సంవత్సరం 30 ఎకరాల వరి పొలం కౌలుకు తీసుకొని సాగు ప్రారంభించా. మొత్తం పొలంలో వరినాట్లు పూర్తయ్యాయి. కొమ్మమూరు కాలువలో నీరు లేకపోవడంతో వేసిన వరినాటన్నీ సగానికి పైగా పొలం బీడుగా మారిపోయింది. ఇంట్లో ఉన్న నగలన్నీ తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో వ్యవసాయం ప్రారంభించా.. ప్రభుత్వం స్పందించి నీరు వదలకపోతే మాకు చావే శరణ్యం.

కాలువల్లో చుక్కనీరూ లేదు..

రైతు ఉదయగిరి నాగరాజు, స్వర్ణ

స్వర్ణ గ్రామంలో 20 ఎకరాల్లో వరి సాగు చేశా. గత నెల 28వ తేదీ వరకు కొమ్మమూరు కాలువలో నీరు బాగా ఉంది. వరి నాట్లు పూర్తయ్యే సమయానికి పంట కాలువల్లో చుక్కనీరు లేకుండా పోయింది. ఆయిల్ ఇంజన్ల ద్వారా పొలాలకు నీరు ఎత్తిపోసుకుంటున్నాం. అధికారులను అడిగినా కూడా వారి నుంచి ఎటువంటి స్పందన లేదు. వరి పంట మొత్తం ఎండిపోతోంది ఎకరాకి రూ.25 వేల వరకు ఇప్పటివరకు ఖర్చు చేశా. అధికారులు స్పందించి పొలాలకు నీరు వచ్చేలా చూడకపోతే మేము తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.a

పోలీసుల సేవలు మరువలేనివి..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా, తాళ్లూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ ఉంటూ తుళ్లూరులో బందోబస్త్ విధులు నిర్వహిస్తూ మే 24న పాముకాటుకు గురై మరణించిన పవన్ కుమార్ సేవలు, త్యాగానికి గుర్తుగా పెరేడ్ మైదానంలో అమరవీరుల మెమోరియల్ పార్కులో స్మారక ఫలకాన్ని మంత్రి ఆవిష్కరించి.. అతని కుటుంబ సభ్యులకు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్పి అశోక్‌బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ ఆర్. సుశీల, ఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, డిఎస్పిలు నారాయణస్వామిరెడ్డి, వి.శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాసరావు, ఏఆర్ ఎఎస్‌పి వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నారాయణ పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

విజయవాడ నారాయణ విద్యాసంస్థల్లో ఎజీఎంగా పనిచేస్తున్న మండలంలోని జాగర్లమూడివారిపాలెంకు చెందిన జాగర్లమూడి రవిశంకర్ తండ్రి జాగర్లమూడి వెంకట సుబ్బారావు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పి నారాయణ జాగర్లమూడివారిపాలెం శనివారం రాత్రి వచ్చి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. అక్కడికి చేరిన టిడిపి కార్యకర్తలు చంద్రబాబు ఎప్పుడు విడుదలవుతారని ఆయనను అడిగారు. కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమంగా కేసు పెట్టారని అన్నారు. కేసులో సాక్ష్యాలను చూపించలేకపోతున్నారని అన్నారు. అనంతరం గ్రామంలోని రాములవారి గుడిలోకి వెళ్లి గుడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులంతా కమిటీగా ఏర్పడి

పరామర్శకు వచ్చిన మాజీ మంత్రి పి నారాయణ

నిధులు సేకరించి గుడి నిర్మించుకోవటం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కుక్కపల్లి ఏడుకొండలు, తెలుగు యువత నాయకులు జాగర్లమూడి పూర్ణచంద్రరావు, జాగర్లమూడివారిపాలెం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు జాగర్లమూడి ఎలమందరావు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, ముప్పవరం మాజీ సర్పంచి రైతు వీరాంజనేయులు, పుష్పరాజు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

రాయవరం పంచాయతీ పరిధిలో ఒంగోలు రోడ్డులోని జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ పనులను ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి శనివారం నాయకులతో కలిసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గడువులోగా నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడినట్లు తనకు తెలిస్తే గుత్తేదారునిపై చర్యలు తీసుకోవడానికి సైతం వెనుకాడది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, రాష్ట్ర మైనారిటీ విభాగం వైసిపి నాయకులు మీర్జా షంషీర్ అలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎఎంసి చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, తర్లపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తర్లుపాడు వైసిపి

మెడికల్ కాలేజీ పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న నాలుగు గోపురాల నిర్మాణాల పనులను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఆలయ మేనేజర్ గోలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఇడుపులపాడు గ్రంథాలయంలో దసరా సెలవు సందర్భంగా విద్యార్థులచే చదవడం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కథలు చెప్పించడం, కథలు చెప్పడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలోని పావులూరు, వంకాయలపాడులో విద్యార్థులకు ఇంగ్లీష్, కథలు, పుస్తకాలతో పాటు చదవడం, ఆటలు ఆడించారు. కార్యక్రమంలో గ్రంధపాలకులు పఠాన్ అల్లాబక్ష్, షేక్ అదంసాహెబ్ పాల్గొన్నారు.

కొండెపి : పుస్తక పఠనంతో ప్రతి విద్యార్థి విజ్ఞానం పొందవచ్చునని కొండెపి నియోజకవర్గ పంచాయితీ రాజ్ రిసోర్సు పర్సన్ టి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా చదవడం మా కిష్టం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులకు

కొండెపిలో గ్రంథాలయ వారోత్సవాలు

గ్రంథపాలకుడు బి కోటేశ్వరరావు ఫలహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, వైవి సుబ్బయ్య పాల్గొన్నారు.

చీరాల : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. చదవడం మాకిష్టం కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులతో నీతి కథలు, ఇంగ్లీష్ స్టోరీ పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలు చదివించారు. అనంతరం దసరా సెలవుల ఆరంభం నుండి నిన్నటి వరకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

భక్తి శ్రద్ధలతో వ్రతాలు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని సంతబజారులో వెంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ఏడు శనివారాల వ్రతం వైభవంగా నిర్వహించారు. బాల బతుకమ్మ, అష్టలక్ష్మి సమాజం, లక్ష్మీ సమాజం వారిచే లలితా వాసవి సహస్రనామ పారాయణం నిర్వహించారు. విశేషాలు అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విచ్చేసిన భక్తులకు కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదం అందజేశారు.

మెట్ట తామర నాటాలని చెడుతున్న డిపిఒ నారాయణరెడ్డి

మెట్ట తామరతో మురుగుకు చెక్

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రామాలలో మురుగునీటి నిల్వలకు మెట్ట తామరతో పరిష్కారం లభిస్తుందని జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కెవిపాలెంను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మురుగు కాల్వలలో మెట్ట తామర మొక్కలు నాటించిన అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో మురుగునీటి నిల్వలు ప్రధాన సమస్యగా మారిందన్నారు. ప్రతి గ్రామంలో మురుగు కాల్వలలో మెట్ట తామర పెంచడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో డిపిఓ నారాయణరెడ్డి ఎస్‌డబ్లుపిసి వద్ద తొట్టిలో నీటి నిల్వను ఏర్పాటు చేయడం, పారిశుధ్య కార్యక్రమాలలో ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించి పారిశుధ్యం మెరుగుదలకు కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుసక నిల్వలు స్వాధీనం చేసుకున్న సెబ్ అధికారులు

బుసక నిల్వ చేస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అక్రమంగా బుసక నిల్వ చేస్తే చర్యలు తప్పవని బాపట్ల సెబ్ సిఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని కుక్కలవారిపాలెంలో నిల్వ చేసిన 2200 టన్నుల బుసక గుర్తించామని అన్నారు. నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి బుసకను స్థానిక కప్పలవారిపాలెం విఆర్‌ఓకు స్వాధీన పరిచామని తెలిపారు. కేసును బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్ప చెప్పామని అన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రీచ్ తవ్వకాల్లో వివాదం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మోదేపల్లి గ్రామ సమీపంలోని చిలకలేరు ఇసుక రీచ్ తవ్వకాల్లో వైసిపి నాయకురాలికి జేపీ సంస్థకు మధ్య వివాదం చినికి చినికి గాలి వానగా మారింది. శనివారం వైసిపి నాయకురాలు అనుచరులను రీచ్‌లో జేపి సంస్థకు సంబంధించిన ప్రతినిధులు బెదిరించి మోకాళ్ళపై నిలబెట్టారు. ఈ ఘటనపై వైసిపి నాయకురాలు శారద స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారిపై ఫిర్యాదు చేశారు.

మోకాళ్లపై కూర్చోబెట్టిన దృశ్యం

శాంతిభద్రతల పరిరక్షణలో

పోలీసుల కృషి అభినందనీయం

- రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ - పోలీసుల అమరవీరులకు ఘన నివాళి

అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశ రక్షణలో అశువులు బాసిన అమరులైన పోలీసులను నిరంతరం స్మరించుకోవడం వారికిచ్చే ఘనమైన నివాళులని రాజ్యసభ సభ్యులు మోపిదేవి తెలిపారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో రక్షణ శాఖ ఎలా పనిచేస్తుందో, అదే మాదిరిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటానికి పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారని చెప్పారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పర్యవేక్షణలో 'స్మృతి పెరేడ్' ఘనంగా నిర్వహించారు. పోలీస్ కవాతు మైదానంలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యఅతిథి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పుష్పగుచ్ఛాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆర్ఐ ఎల్.మన్మథరావు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అమరవీరుల వివరాలతో ఉన్న 'షహీద్ పుస్తక్ టోలి'ని ఆర్.ఎస్.ఐ సుధాకర్ ముఖ్యఅతిథికి అందజేశారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసులు నిర్వహించిన ప్రదర్శన ర్యాలీని రాజ్యసభ సభ్యులు పచ్చ జెండా ఊపి.. ప్రారంభించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, వుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. 'షహీద్ పుస్తక్ టోలి'లో వున్న అమరవీరుల పేర్లను రేపల్లె డి.ఎస్.పి టి.మురళీకృష్ణ చదివి వినిపించారు.

కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షించడంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సెల్యూట్ అంటూ ప్రశంసించారు. బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం చాలా క్లిష్టమైనదని, రాత్రి, పగలు, ఎండ, వాన తేడా లేకుండా చేసే ఏకైక ఉద్యోగం పోలీస్ ఉద్యోగమని చెప్పారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీసులు ఎక్కువగా కష్టపడతారన్నారు. పర్యాటక ప్రాంతమైన సూర్యలంక బీచ్ లో 26 మంది ప్రాణాలను పోలీసులు కాపాడారని తెలిపారు. చదువులో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బంది పిల్లలు 31 మందికి రూ.5.5 లక్షల మెరిట్ స్కాలర్‌షిప్ అందించామన్నారు. విధి నిర్వహణలో అమరులైన ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, యాసం మస్తాన్‌బాబు కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించి.. జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి, ఎమ్.డి.హెచ్ ప్రేమ్‌కుమార్, బాపట్ల, చీరాల, రేపల్లె డి.ఎస్.పి లు టి.వెంకటేశ్వర్లు, ఎస్.ప్రసాద్‌రావు, టి.మురళీకృష్ణ, ఎస్.సి ఎస్.టి సెల్ డి.ఎస్.పి రమణ, ఎస్.బి సిఐ వి.సూర్యనారాయణ, ఆర్.ఐ. ఎల్.మన్మథరావు పాల్గొన్నారు.

నకిలీ స్టాంపుల కలకలం

ఇప్పుడు సామాన్యుడికే కాదు.. ఉన్నతాధికారుల ఆస్తులకూ రక్షణ కరువైంది. ఖాళీగా స్థలాలుంటే కబ్జా చేసేందుకు ఒంగోలులోని పలువురు ఘనులు సులువైన కొంత మార్గం ఎంచుకున్నారు. స్థలాలను వివాదాల్లో పెట్టి వాటిని కాజేసేందుకు ఇప్పుడు నకిలీ స్టాంపులను తయారుచేస్తున్నారు. ఇప్పటికే అనేకమంది ఆస్తులను వీటిని అడ్డుపెట్టుకొని కాజేసేందుకు యత్నాలు జరిగాయి. బాధితుల్లో సామాన్యుల మొదలు పెద్దపెద్ద వ్యక్తులు కూడా ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతోంది. ఇప్పటికే ఈ నకిలీ స్టాంపుల వ్యవహారంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. 16 కేసులు నమోదయ్యాయి. విచారణ సాగుతోంది. సిట్ ఏర్పాటైంది. ఈ వ్యవహారం జిల్లాలోనే కలకలం సృష్టిస్తోంది. ఒంగోలులో ఇంటిలో అద్దెకు చేరిన ఓ వ్యక్తి ఏకంగా లాయర్‌నే బ్లాక్‌మెయిల్ చేశారు. నకిలీ స్టాంపు పత్రాలతో ఆ ఇల్లు తనదేనంటూ అడ్డం తిరిగారు. ఈ ఘనుడిని పోలీసులు అరెస్టు చేశారు. కేంద్ర సర్వీసుల్లో పనిచేసే ఓ అధికారి స్థలానికే నకిలీ స్టాంపులు పుట్టించి.. మరొకరికి అమ్మారు. ఆయన వచ్చి చూసేసరికి వేరే వాళ్లకు అమ్మినట్లు చెబుతున్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో సంచలనంగా మారింది. తక్కువ రేటుకు వస్తుందని ఆశపడ్డ ప్రముఖులు దీన్ని కొనుగోలు చేసి ఇరుక్కున్నారు. ఇప్పుడు వాళ్ల పేర్లు కూడా నకిలీ వ్యవహారంలో వినిపిస్తున్నాయి. ఇలా పట్టణంలో అనేక చోట్ల నకిలీ స్టాంపులు తయారుచేసి.. ఇతరుల ఆస్తులకు ఎసరు పెడుతున్నారు. 130 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి ఆధారంగానూ విచారణ సాగిస్తున్నారు. బాధితులు పెరుగుతున్నారు. వీటి ఆధారంగా భూవివాదాలు ముందుకు వచ్చాయి. రాజకీయంగానూ అలజడి సృష్టించాయి. మాజీ మంత్రి బాలినేనిపై విమర్శల దాడి పెరిగింది. ఆయన కూడా నిందితులందరినీ తేల్చాలని సిఎం అధికారులకే చెప్పారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయంగానూ పార్టీల నడుమ వేడి పెరిగింది. ఈ పరిణామాలు పాలకపక్షంలోనూ అయోమయాన్ని కలిగించాయి. తన రాజకీయ భవిష్యత్‌కు ఆటంకం కలిగించేందుకు తమ పార్టీ నేతలే కుట్రలు పన్నుతున్నారంటూ పరోక్షంగా బాలినేని ఆయన బావమరిది వైవి.సుబ్బారెడ్డిపైనే ఆరోపణలు గుప్పించారు. డబ్బుంటే ఏదైనా చేస్తారా? పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదంటూ ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేయడం ఇక్కడ చర్చగా మారింది. నకిలీ స్టాంపుల వ్యవహారం కన్నా వీరిద్దరి మధ్య ఉన్న రాజకీయ వివాదాలు ఇప్పుడు చర్చలోకి వచ్చాయి. ఏదేమైనా స్టాంపుల కుంభకోణంపై లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలి. ఈ కేసులో ఉన్నవారందరిపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభంపై ఆశలు కనిపించడం లేదు. ఈ నెలలోనే ప్రారంభిస్తామని సిఎం జగన్ చెప్పిన మాటలు ఆచరణలో కనిపించడం లేదు. అక్టోబర్ నాలుగో వారం కూడా వస్తోంది. వెలిగొండ పనులు పూర్తవుతున్నాయి. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. ఇప్పటికే రిజర్వాయర్ పరిధిలోనే 11 ముంపు గ్రామాలున్నాయి. వారిని బయటకు తరలించాలి. అందుకు చెల్లింపులు కీలకం. కనీసం రూ.1500 కోట్లు కావాలి. ఏడు వేల మంది అక్కడే ఉన్నారు. పొలాలను సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. వారిని బయటకు తెచ్చే ప్రక్రియ కూడా సజావుగా లేదు. ప్రణాళికబద్ధంగా పునరావాసం కల్పించలేదు. హడావుడిగా రెండు గ్రామాలు తరలించి నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చేసినా ఇప్పుడు శ్రీశైలంలో నీళ్లు లేకపోవడంతో ప్రభుత్వం సందిగ్ధంలో పడింది.

సాగునీటి కష్టాలు పెరిగాయి. డెల్టాలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. కొమ్మమూరు కాలువ కింద వేసిన వరి పంట ఎండుతోంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. నీళ్లివ్వకపోతే చావే శరణ్యమని రైతులు ఆయన ఎదుట వాపోయారు. వెంటనే రైతులకు సాగునీరివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వానికి సూచించారు. ఎండుతున్న పంటలను కాపాడాలని కోరారు. ఇక కుడికాలువ కింద కూడా పరిస్థితి ఆందోళనకరంగా మారింది. తాగునీటి కోసం ఇప్పుడు కుడికాలువకు నీరిచ్చారు. దాన్ని చెరువులకు నింపుతున్నారు. ఈ ఏడాది ఆరుతడి పంటలకు మాత్రమే నీరిస్తామని చెప్పారు. ఇప్పుడు దానిపైనా ఆశల్లేవు. తాగునీటి అవసరాల కోసమేనంటూ అధికారులకు ఆదేశాలు అందాయి. వచ్చే నీటితో చెరువులు నింపాలని ప్రభుత్వం సూచించింది. అరకొర కేటాయింపులతో రెండు జిల్లాల మధ్య పేచీలు వస్తున్నాయి. ఎగువ నుంచి దిగువకు నీరు రావడం గగనంగా మారింది. సాగులో ఉన్న పంటలకు నీరివ్వాలి. అందుకు ప్రత్యామ్నాయాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి ఆదిమూలపు సురేష్‌తో పాటు ఎంపీ మాగుంట హాజరయ్యారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు.

23న స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 23న తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు స్పందన విభాగ సూపరింటెండెంట్ డి. నాగజ్యోతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దసరా సందర్భంగా సోమవారాన్ని సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించటంతో స్పందన కార్యక్రమం నిర్వహించడం లేదన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని ఒంగోలు రావద్దని ఆమె సూచించారు.

నృత్యంతో సందడి చేస్తున్న విద్యార్థినులు

'రైజ్'లో ఫ్రెషర్స్ డే సంబరాలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని వల్లూరు సమీపంలో గల రైజ్ కృష్ణ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిద్దా హనుమంతరావు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా కళాశాలలో వివిధ విభాగాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల బీటెక్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు వివిధ రకాల నత్యాలతో సభికులను అలరించారు. బీటెక్ 2022 - 23 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ సిద్దా హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్, డైరెక్టర్ ఏవి భాస్కర రావు, వివిధ విభాగాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

పేదలకూ కార్పొరేట్ వైద్యసేవలు

ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడూ కార్పొరేట్ వైద్యసేవలు పొందవచ్చుని ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదల అశోక్‌బాబు తెలిపారు. శనివారం నాడు ఒంగోలు మండలం చింతాయగారిపాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా అన్ని రకాల వైద్యసేవలు గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్నారని, గ్రామ ప్రజలు ఉచిత వైద్యం పొందుతున్నారని తెలియజేశారు. ఏ వైద్య సాయం కావాలన్నా తనను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని సూచించారు. క్యాంపులో పాల్గొన్న ప్రజలకు తెలియజేశారు. అన్ని రక్త పరీక్షలు, నాణ్యమైన మందులు, క్యాంపులో ఉచితంగా అందిస్తున్నారని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం చేయిస్తానని భరోసా కల్పించారు. మెడికల్ క్యాంపులో ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, డాక్టర్ నరసింహ, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అశోక్‌బాబు

సాగునీరు ఇవ్వాలని 23న ధర్నా

ప్రజాశక్తి-కారంచేడు

కొమ్మమూరు కాలువకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 23న కారంచేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు కొమ్మమూరు కాలువ పరివాహక ప్రాంత రైతులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు కొమ్మమూరు కాలువకు నీరు ఇస్తామని చెప్పిన తర్వాతే పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి నాట్లు వేశామన్నారు. పంటలు వేశాక నీరు వదలకపోవడంతో నేల బీటలుగా మారి పంట ఎండిపోతోందన్నారు. ఎకరాకు రూ.20 వేల పెట్టుబడి పెట్టి సాగు చేశారని, కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు కాలువలపై నిఘా పెట్టి వారబందీ అమలు జరిపి.. చివరి ఎకరా వరకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. 23న కారంచేడులో జరిగే ధర్నాకు రావూరు, బోయినవారిపాలెం, చీరాల వాద పొలాల రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.